నవ దంపతులకు కేటీఆర్ ఆశీర్వాదం

హైదరాబాద్‌లోని అన్వయ కన్వెన్షన్ హాల్‌లో బుధవారం రాత్రి జరిగిన ఖమ్మం శ్రీకవిత విద్యా సంస్థల అధినేత పారుపల్లి ఉషాకిరణ్‌కుమార్-విజయలక్ష్మి దంపతుల కుమార్తె శ్రీకవిత-మోనిష్‌ల వివాహానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరై ఆశీర్వదించారు. ఇంకా ఆశీర్వదించిన వారిలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్, మాజీ ఎంపీ నామా, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర, కొండబాల తదితరులు ఉన్నారు.

తలసేమియా పిల్లలు గొప్ప స్థాయికి ఎదగాలి

చిన్నారులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, నవంబర్ 13: పిల్లలు బాగా చదువుకొంటూ.. తలసేమియా వ్యాధి నుంచి కోలుకొని జీవితంలో గొప్పస్థాయికి ఎదగాలని, సమాజంలో పది మందికి సహాయం అందించాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆ కాంక్షించారు. బాలల దినోత్సవంలో భాగం గా ఖమ్మం రితన్య ఆసుపత్రిలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ముందస్తు వేడుకలకు కలెక్టర్ హాజరై తలసేమియా పిల్లలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తమ కుటుంబంలో వచ్చిన బాధ ఇతరులకు రావద్దనే గొప్ప ఆలోచన, మంచి మనసుతో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థను ఏర్పాటు చేసిన ఫౌండర్ అభినందనీయుడని అన్నారు. ఫౌండేషన్ బాధ్యులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దు

సత్తుపల్లి, నవంబర్ 13: రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని కల్లూరు ఏసీపీ అనిశెట్టి రఘు అన్నారు. బుధవారం ఆయన కల్లూరు మండలంలోని పుల్లయ్యబంజర, పెనుబల్లి మండలంలోని వీ.ఎం.బంజరలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. కొనుగోలు కేంద్రం వద్ద ఎలాంటి సమస్యలు ఎదురైనా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అనంతరం సత్తుపల్లిలోని అయ్యగారిపేటలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సత్తుపల్లి సీఐ కిరణ్ సందర్శించారు.

పత్తి యార్డును సందర్శించిన ఏసీపీ

ఖమ్మం వ్యవసాయం, నవంబర్ 13: ఖమ్మం వ్యవసాయ మార్కెట్లోని పత్తియార్డును ఖమ్మం ఏసీపీ రమణమూర్తి ఆకస్మికంగా సందర్శించారు. త్రీటౌన్ సీఐ దోమల రమేశ్‌తో కలిసి బుధవారం సాయంత్రం పత్తి యార్డుకు వచ్చిన ఆయన.. యార్డు ఇన్‌చార్జి ప్రసాద్‌తో పాటు పంటను తెచ్చిన రైతులతోనూ మాట్లాడారు. మార్కెట్‌లో ఎలాంటి సమస్య వచ్చినా పోలీసులకు సమాచారం అందించాలని రైతులకు సూచించారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వైరా బ్రాంచ్ వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రార్ తనఖా చేయించుకొని **మునగాల పుల్లయ్య, S/O. సత్యం, వయస్సు** : 48 సం||లు, **నివాసం** : ఇ.నెం. 5-121, ఇందిరమ్మ కాలనీ, వైరా గ్రామము, వైరా మండలము, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైనను ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, వైరా సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలో, ఖమ్మం జిల్లా పరిషత్, వైరా మండల పరిషత్, వైరా మున్సిపాలిటీ లో చేరిన సోమవరం గ్రామ రెవిన్యూ రికార్డు కు చెందిన సర్వే నెం. 242/అ, విస్తీర్ణము. 300.00 చ||గ||లు ఇందుకు సరియగు 250.83చ||మీ||లు. ఈ స్థలము వైరా మున్సిపాలిటీ 11వ వార్డులో చేరిన ఇ.నెం. 11-274గా గల గృహమునకు సమీపములో కలదు, **డాక్యుమెంట్ నెం. : 3210/2019** గల అట్టి ఖాళీ నివేశ స్థలమునకు హద్దులు : **తూర్పు** : రేచర్ల సంధ్యారాణి గారి భూమి, **దక్షిణము** : రేచర్ల సీతారత్నమ్మ గారి స్థలము, **పడమర** : యరమల సత్యవతి గారి స్థలము, **ఉత్తరము** : 20' అడుగుల వెడల్పు గల ప్రతిపాదిత రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం.
సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వైరా బ్రాంచ్ వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రార్ తనఖా చేయించుకొని **తోటపల్లి జమలమ్మ**, W/O. **బెన్జి (లేటు), వయస్సు** : 40 సం||లు, **వృత్తి** : ప్రభుత్వ ఉద్యోగి, **నివాసం** : బ్రాహ్మణపల్లి, వైరా మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్, వైరా సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలో, ఖమ్మం జిల్లా పరిషత్, వైరా మండల పరిషత్, బ్రాహ్మణపల్లి (ఎ.జి.) గ్రామ రెవిన్యూ రికార్డు పరిధి, వైరా మున్సిపాలిటిలో చేరిన విస్తీర్ణము. చ||గ|| 364.83 లు అందుగల గృహము ఇ.నెం. 12-283, పి.టిన్.నెం. 1212403453గా గల ఆర్.సి.సి. గృహ సహిత నివేశ స్థల అనిర్దిష్టమైన వాటా విస్తీర్ణము చ||గ|| 243.22లు ఇందుకు సరియగు చ||మీ|| 203.35లు అందుగల ఆర్.సి.సి. గ్రౌండ్ ఫ్లోర్ వైశాల్యము చ||అ|| 792.18లు గల గృహమునకు వయస్సు 10 సం||రాలు, అట్టి గృహము యొక్క వార్షిక అద్దె రూ.15,000/-లు, **డాక్యుమెంట్ నెం. : 2751/2023** గల స్థిరాస్తి గృహసహిత నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు** : మాగంటి వెంకటేశ్వర్లు (12-282/C) మరియు ఇబ్రహీం (12-1/A/B) గృహములు, **పడమర** : మున్సిపాలిటి రోడ్డు, **దక్షిణం** : తోటపల్లి అనిల్ గారి గృహము, **ఉత్తరము** : చర్చ్.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్, వైరా సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలో, ఖమ్మం జిల్లా పరిషత్, వైరా మండల పరిషత్, బ్రాహ్మణపల్లి (ఎ.జి.) గ్రామ రెవిన్యూ రికార్డు పరిధి, వైరా మున్సిపాలిటిలో చేరిన విస్తీర్ణము. చ||గ|| 364.83 లు అందుగల గృహము ఇ.నెం. 12-283, పి.టిన్.నెం. 1212403453గా గల ఆర్.సి.సి. గృహ సహిత నివేశ స్థల అనిర్దిష్టమైన వాటా విస్తీర్ణము చ||గ|| 243.22లు ఇందుకు సరియగు చ||మీ|| 203.35లు అందుగల ఆర్.సి.సి. గ్రౌండ్ ఫ్లోర్ వైశాల్యము చ||అ|| 792.18లు గల గృహమునకు వయస్సు 10 సం||రాలు, అట్టి గృహము యొక్క వార్షిక అద్దె రూ.15,000/-లు, **డాక్యుమెంట్ నెం. : 1861/2024** గల స్థిరాస్తి గృహసహిత నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు** : మాగంటి వెంకటేశ్వర్లు (12-282/C) మరియు ఇబ్రహీం (12-1/A/B) గృహములు, **పడమర** : మున్సిపాలిటి రోడ్డు, **ఉత్తరం** : చర్చ్, **దక్షిణం** : తోటపల్లి అనిల్ గారి గృహము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం.
సెల్ : 9848022542

కుట్టు మిషన్ వితరణ చేసిన లయన్స్ క్లబ్

ఖమ్మం సిటీ, నవంబర్ 13: ఓ నిరుపేద కుటుంబానికి ఖమ్మం లయన్స్‌క్లబ్ ఆసరగా నిలిచింది. కూసుమంచి మండలం చేగొమ్మ గ్రామానికి చెందిన కుక్క నాగేంద్ర, ఆమె భర్త వినోద్ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. విషయం తెలుసుకున్న లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు వారి కమిటీతో చర్చించి రూ. 7,500 విలువైన కుట్టు మిషన్‌ను బుధవారం ఖమ్మంలోని లయన్స్‌క్లబ్ కార్యాలయంలో అందజేశారు.

ఆర్‌టీసీ లక్కీడ్రా విజేతలకు బహుమతులు

ఖమ్మం, నవంబర్ 13: ఆర్‌టీసీ ఖమ్మం రీజియన్ పరిధిలో ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో డీలక్స్ బస్సుల్లో ప్రయాణించిన మహిళలకు లక్కీ డ్రా నిర్వహించారు. ఆ డ్రాలో గెలుపొందిన 48 మంది విజేతలకు ఖమ్మం కొత్త బస్టాండ్‌లో ఉమ్మడి జిల్లా రీజినల్ మేనేజర్ సరిరామ్ బుధవారం బహుమతులు అందచేశారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

మాజీ ఎమ్మెల్యే కందాల

బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి

ఖమ్మం రూరల్, నవంబర్ 13: కార్యకర్తలు ఎలాంటి ఆపద వచ్చినా బీఆర్ఎస్ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, మాజీ జడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్‌తో కలిసి మండలంలో పర్యటించారు. తొలుత సాయిగణేష్‌నగర్‌లోని అయ్యప్పస్వాముల పీఠాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గోళ్లపాడులో ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న మాజీ సర్పంచ్ కళ్లెం వెంకటరెడ్డిని స్వగృహంలో పరామర్శించారు. అనంతరం కొద్ది రోజుల క్రితం బీఆర్ఎస్ కార్యకర్త కొండం వీరబాబు ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌తో మరణించిన సంగతి తెలిసిందే. వీరబాబు బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండడంతో వీరబాబు కుటుంబానికి పార్టీ తరపున మంజూరైన రూ.2లక్షల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ లక్ష్మణ్‌నాయక్, ముత్యం కృష్ణారావు, వెంకన్న, గూడ సంజీవ రెడ్డి పాల్గొన్నారు.

నాగేశ్వరరావుకు పరామర్శ

కూసుమంచి(నేలకొండపల్లి), నవంబర్ 13: నేలకొండపల్లికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు కాసాని నాగేశ్వరరావును మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. కందాళతోపాటు పార్టీ నాయకులు ఉన్నం బ్రహ్మయ్య, హుస్సేన్, సైది రెడ్డి, దేశబోయిన శ్రీనివాస్, సత్తార్, ప్రసాద్, రాంబాబు, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కుటుంబ సర్వే

సర్వే బృందంతో కలిసి వివరాలు తెలుసుకుంటున్న ఆర్డీవో

సత్తుపల్లిటౌన్, నవంబర్ 13: బేతుపల్లి సర్వే నెం 133లో భూమి ఎంజాయ్‌మెంట్ సర్వే మరో రెండు రోజుల్లో పూర్తి కావొస్తుందని కల్లూరు ఆర్డీవో రాజేంద్రగౌడ్ తెలిపారు. బుధవారం సత్యనారాయణపురంలో సర్వే బృందంతో కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏ ప్రాంతానికి చెందిన రైతులకైనా భూమి ఉంటే రికార్డుల్లో నమోదు చేస్తామని, ఆంధ్రా రైతులనే వివక్షత ఉండదని, అన్ని భూములు సర్వే చేసి రికార్డుల్లో నమోదు చేయాలని సర్వే బృందానికి సూచించారు.

పూర్తిస్థాయిలో సమగ్ర సర్వే చేయాలి

పెనుబల్లి, నవంబర్ 13: ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వే పూర్తిస్థాయిలో చేయాలని సూపర్ వైజర్ భవానీ బుధవారం ఎన్యూమరేటర్లకు సూచించారు. కల్లూరు మండల పరిధిలోని లక్ష్మీపురంలో నిర్వహిస్తున్న బ్లాక్-0104 సర్వేను ఆమె పరిశీలించి ఎన్యూమరేటర్లకు సూచనలు, సలహాలు ఇచ్చారు.

సర్వేను వేగవంతం చేయాలి

వేంసూరు, నవంబర్ 13: సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో సమగ్ర సమాచారం సేకరించాలని ఎంపీడీవో రంజిత్‌కుమార్ తెలిపారు. బుధవారం మర్లపాడులో సమగ్ర ఇంటింటి సర్వేను ఆయన పరిశీలించారు. ఎన్యుమరేటర్లు సమష్టిగా పని చేయాలని కోరారు.

'గ్రూప్-3' కేంద్రాల వద్ద '163 బీఎన్ఎస్ఎస్'

ఖమ్మం, నవంబర్ 13: ఖమ్మం పోలీసు కమిషనరేట్ పరిధిలో ఈ నెల 17, 18 తేదీల్లో జరిగే గ్రూప్-3 పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ యాక్ట్ అమలులో ఉంటుందని సీపీ సునీల్‌దత్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 87 కేంద్రాల వద్ద 17న ఉదయం 6 నుంచి 18న సాయంత్రం 6 వరకు ఆంక్షలు ఉంటాయన్నారు.

మూడు రోజులు మార్కెట్‌కు సెలవులు

ఖమ్మం వ్యవసాయం, నవంబర్ 13: ఈ నెల 15 నుంచి మూడు రోజుల పాటు ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కు సెలవులు ఉంటాయని మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం కార్తీకపౌర్ణమి; శని, ఆదివారాలు వారాంతపు సెలవులు కావడంతో మూడు రోజులపాటు మార్కెట్లో క్రయవిక్రయాలు ఉండవని తెలిపారు.

'రేపు ఖమ్మంలో మాలల ఆత్మీయ సమ్మేళనం'

ఖమ్మం సిటీ, నవంబర్ 13: ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఈ నెల 15న ఖమ్మంలో నిర్వహించనున్న మాలల ఆత్మీయ సమ్మేళన సభకు ఉమ్మడి జిల్లా నుంచి మాలలు హాజరు కావాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా నాయకులు కొట్టె సుధాకర్, గుమ్మడి కనకరాజు, కొరివి దయానంద్ కోరారు. ఖమ్మంలోని సంఘ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమ్మేళనాన్ని మాలలందరూ తరలి రావాలని తెలంగాణ మాల ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్ కోరారు.

చోరీ కేసుల్లో నిందితుల అరెస్ట్

రఘునాథపాలెం, నవంబర్ 13: చోరీలకు పాల్పడుతూ తప్పించుకొని తిరుగుతున్న ముగ్గురిని పోలీసులు పట్టుకొని రిమాండ్‌కు తరలించారు. సీఐ ఉస్మాన్ షరీఫ్ కథనం ప్రకారం.. ఖానాపురం ప్రాంతానికి చెందిన వడ్లకొండ శివసాయి, యూపీహెచ్ కాలనీకి చెందిన రాపర్తి బాబ్జీ, వరంగల్ జిల్లా వర్ధన్నపేటకు చెందిన బెల్లి సందీప్ కలిసి పలు ప్రాంతాల్లో చోరీలకు పాల్పడుతూ తప్పించుకొని తిరుగుతున్నారు. బుధవారం ఎస్సై ప్రవీణ్‌కుమార్ వాహన తనిఖీలు చేపడుతుండగా నిందితులు అనుమానాస్పదంగా తచ్చాడుతూ కనిపించారు. వారిని అదుపులోకి తీసుకొని విచారించగా పలు చోరీలకు పాల్పడినట్లు అంగీకరించారు. నిందితుల నుంచి 21 తులాల వెండి, తులం బంగారంతో పాటు ఆటో, బైక్ స్వాధీనం చేసుకున్నారు. రిమాండ్ నిమిత్తం వారిని మూడో అదనపు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు.

కఠినమైన అంశాలపై సాధన చేయాలి: డీఈవో

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 13: విద్యార్థులు పాఠంలోని అంశాలను సమగ్రంగా చదవాలని డీఈవో సోమశేఖరశర్మ సూచించారు. కఠినంగా అనిపించిన వాటిని పలుమార్లు సాధన చేస్తే సులువుగా ఉంటాయని అన్నారు. ఖమ్మంలోని రిక్కాబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను పరిశీలించారు. 9వ తరగతిలోని పలువురు విద్యార్థులతో పాఠాలు చదివించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించేందుకు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్న తీరును పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. హెచ్‌ఎం శాంత, ఉపాధ్యాయులు రజబ్‌అలీ, కట్టా శేఖర్‌రావు, రాయల మాధవి తదితరులు పాల్గొన్నారు.

రోగులను ఆప్యాయంగా పలకరించాలి

ఖమ్మం సిటీ, నవంబర్ 13: ప్రభుత్వాసుపత్రులకు వచ్చే రోగులను ఆప్యాయతగా పలకరించి వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ కళావతిబాయి సూచించారు. ఖమ్మం మామిళ్లగూడెం అర్బన్ హెల్త్ సెంటర్‌ను బుధవారం ఆమె సందర్శించారు. ఆరోగ్య సేవలను, ఫార్మసీ, ల్యాబ్‌లతోపాటు వ్యాక్సిన్‌లను పరిశీలించారు. ప్రజలకు ఆరోగ్య సేవలను అందించే విషయంలో నిర్లక్ష్యం తగదని సూచించారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం హెల్త్ సబ్‌సెంటర్‌ను, సమీపంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు.

మార్మోగిన 'అయ్యప్ప నామస్మరణ'

రఘునాథపాలెం, నవంబర్ 13: హరిహర సుతుడు అయ్యప్ప స్వామి మాలధారణ స్వాములు ఖమ్మం పాండురంగాపురం శ్రీరామలింగేశ్వర ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన మహా పడిపూజ, హోమగుండం కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. 'ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప..' అనే శరణు ఘోషతో పాండురంగాపురం ప్రాంతం బుధవారం మార్మోగింది. అనంతరం నిప్పుల గుండంలో నడిచి భక్తిని చాటుకున్నారు.

పూజలు చేస్తున్న అయ్యప్ప భక్తులు

కాళోజీ పోరాట పటిమ నేటి తరానికి స్ఫూర్తి: నామా

ఖమ్మం, నవంబర్ 13: కాళోజీ పోరాట పటిమ నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తుందని ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు పేర్కొన్నారు. తెలంగాణ సాహిత్య చరిత్రలో చిరస్మరణీయమైన కవి, రచయిత, ఉద్యమకారుడు.. పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు అని కొనియాడారు. కాళోజీ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరిస్తూ నామా నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ ప్రజల మనసు గెలుచుకున్న మహామనీషి కాళోజీ అని కీర్తించారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

వైరారూరల్, నవంబర్ 13: విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని అడిషనల్ కలెక్టర్ శ్రీజ సిబ్బందికి సూచించారు. మండలంలోని రెబ్బవరం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్‌ను ఆమె తనిఖీ చేశారు. ప్రణాళిక ప్రకారం చదివి పది ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని స్పష్టం చేశారు. ఆమె వెంట ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు ఉన్నారు.

పీహెచ్‌సీని తనిఖీచేసిన డీఎంహెచ్‌వో

ఖమ్మం రూరల్, నవంబర్ 13: మండలంంలోని ఏదులాపురం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతిబాయి తనిఖీ చేశారు. బుధవారం గ్రామంలో పర్యటించిన డీఎంహెచ్‌వో తొలుత పీహెచ్‌సీని సందర్శించారు. రొజువారీ చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాలపై ఆరా తీశారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలతో కాసేపు ముచ్చటించారు. కార్యక్రమంలో వైద్యారోగ్యశాఖ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

పంట ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలి

సత్తుపల్లిటౌన్, నవంబర్ 13: జిల్లా వ్యాప్తంగా రైతుల పంటల ఉత్పత్తులకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, రైతులు తమ పంట ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని జిల్లా వ్యవసాయ అధికారి డీ.పుల్లయ్య అన్నారు. బుధవారం సత్తుపల్లి మండలంలో అయ్యగారిపేట ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం ఆయిల్‌పాం పంటను సందర్శించి రైతులతో చర్చించారు. వై.శ్రీనివాసరావు, టీ.నరేష్, సతీష్ పాల్గొన్నారు.

ప్రజా మరుగుదొడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

కారేపల్లి, నవంబర్ 13: మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో నూతనంగా నిర్మించిన ప్రజా మరుగుదొడ్లను బుధవారం ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ సంపత్‌కుమార్, ఎంపీడీవో సురేందర్, డోలోమైట్ మైన్స్ అధికారులు పాల్గొన్నారు.

ఆస్తుల పరిరక్షణ, స్వీయ రక్షణ పాటించాలి

సత్తుపల్లిటౌన్, నవంబర్ 13: విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సింగరేణి ఆస్తుల పరిరక్షణతో పాటు, స్వీయ రక్షణ పాటించాలని సెక్యూరిటీ జీఎం చందా లక్ష్మీ నారాయణ పేర్కొన్నారు. మండల పరిధిలోని జలగం వెంగళరావు, కిష్టారం ఉపరితల గనులను బుధవారం ఆయన సందర్శించారు. అనంతరం సెక్యూరిటీ సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్న ప్రదేశాలను తనిఖీ చేశారు. విధులు నిర్వర్తిస్తున్న ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని సెక్యూరిటీ అధికారులకు సూచించారు.

ఉత్సాహంగా మహిళా కబడ్డీ పోటీలు

కూసుమంచి(నేలకొండపల్లి), నవంబర్ 13: నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం తెలుగు రాష్ట్రాల మహిళా కబడ్డీ పోటీలు ప్రారంభయ్యాయి. పోటీలకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 20కి పైగా జట్లు పోటీకి రిపోర్టు చేశారు. తొలి రోజు నాలుగు జట్లు పోటీలో పాల్గొన్నాయి. కబడ్డీ పోటీలను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తంబూరి దయాకర్ రెడ్డి ప్రారంభించారు. తొలి రోజు జరిగిన పోటీల్లో చిత్తూరు, శ్రీకాకుళం జట్లు ఆడగా చిత్తూరు జట్టు విజేతగా నిలిచింది. తరువాత జడ్చర్ల, ప్రకాశం జట్లు ఆడగా ప్రకాశం జట్టు విజయం సాధించింది.

'కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటాం'

ఖమ్మం, నవంబర్ 13: పార్టీ కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటామని బీఆర్ఎస్ జిల్లా నాయకురాలు, పార్టీ లీగల్ సెల్ సభ్యురాలు ఉబ్బలపల్లి నిరోషా అన్నారు. ఎలాంటి కష్టమొచ్చినా అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. ఖమ్మం 24వ డివిజన్‌కు జనాబ్ షేక్ అబ్బాస్ అలీ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను నిరోషా బుధవారం పరామర్శించి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు.

'గ్యాస్'పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న నగేశ్

ఖమ్మం, నవంబర్ 13: ఇళ్లలో వంట గ్యాస్ వినియోగించే తీరు గురించి విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని నాగసాయి ఇండేన్ గ్యాస్ డీలర్ ఎంవీ నగేశ్ అన్నారు. తద్వారా ప్రమాదాలను నివారించవచ్చునని అన్నారు. నగరంలోని అల్లీనురం టీజీఎంఎస్ఆర్ పాఠశాల విద్యార్థులకు శ్రీ నాగసాయి, శ్రీ యోగానంద ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలు బుధవారం సంయుక్తంగా నిర్వహించిన 'స్కూల్ క్లింక్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్యాస్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెళకవలు గురించి షార్ట్ ఫిల్మ్ ద్వారా విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులను అందచేశారు.

విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి

సత్తుపల్లి, నవంబర్ 13: క్రమశిక్షణ విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని మండల విద్యాశాఖ అధికారి నక్కా రాజేశ్వరరావు ఆకాంక్షించారు. బుధవారం విశ్వశాంతి విద్యాలయంలో జరిగిన బాలల దినోత్సవం మొదటిరోజు కార్యక్రమంలో టాలెంట్ టెస్ట్, వేమన పద్యాలు కూచిపూడి నృత్యంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

మెరుగైన ఫలితాలు సాధించాలి

మధిర, నవంబర్ 13: డిసెంబర్ 4న జాతీయ స్థాయిలో నిర్వహించనున్న నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్షను విజయవంతం చేయాలని మండల విద్యాశాఖ అధికారి వై.ప్రభాకర్ కోరారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రధానోపాధ్యాయుల సమావేశంలో నాస్ పరీక్షపై ఆయన అవగాహన కల్పించారు.

నాస్ పరీక్షలో మెరుగైన ఫలితాలు సాధించాలి

మధిర రూరల్, నవంబర్ 13: డిసెంబర్ 2న నిర్వహించనున్న నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే (నాస్) పరీక్షను విజయవంతం చేయాలని ఎంఈవో వై.ప్రభాకర్ కోరారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన హెచ్‌ఎంల సమావేశంలో నాస్ పరీక్షపై అవగాహన కల్పించారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన
తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది. మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను ''ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ పద్ధతి లేని విధంగా'' తేదీ: **25 నవంబర్, 2024న మ|| 12.30 గం. నుండి మ|| 3.30 గం. మధ్య** (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది. **రుణగ్రహీతలు మరియు బకాయి మొత్తం వివరాలు:**

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నెం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	సత్తుపల్లి	xxxxxxxxxxxxx1955	షేక్ హుస్సేన్	66592	07-జూన్-24	18.1	17.5
2	సత్తుపల్లి	xxxxxxxxxxxxx1913	షేక్ హుస్సేన్	109304	07-జూన్-24	19.3	18.7
3	ఖమ్మం	xxxxxxxxxxxxx7754	గద్దే విజయ్ కుమార్	158357	25-అక్టోబర్-24	34.8	31.3
4	సత్తుపల్లి	xxxxxxxxxxxxx6417	షేక్ మౌలాలి	84499	25-అక్టోబర్-24	17	16.4
5	సత్తుపల్లి	xxxxxxxxxxxxx1917	షేక్ మౌలాలి	75402	25-అక్టోబర్-24	15.1	14.6
6	మధిర TG	xxxxxxxxxxxxx2795	జూపల్లి నరసింహారావు	121828.1	25-అక్టోబర్-24	29.7	26.16
7	సత్తుపల్లి	xxxxxxxxxxxxx0783	యామవరపు తిరుమలసాయి	124978	25-అక్టోబర్-24	26	24.6
8	కొత్తగూడెం	xxxxxxxxxxxxx1217	కందుకూరి నరేష్	119339	01-అక్టోబర్-24	28.8	24
9	పాల్వంచ TG	xxxxxxxxxxxxx4517	కందుకూరి నరేష్	67933	24-సెప్టెంబర్-24	17.33	16.98
10	పాల్వంచ TG	xxxxxxxxxxxxx0585	మారోజు సాధన	107152	01-అక్టోబర్-24	25.8	23.7

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అథారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో **మ|| 12.30 గం. నుండి మ|| 3.30 గం.** మధ్య నిర్వహించబడును. సవివరమైన నియమనిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.

అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్.

నేటితో ముగియనున్న జోనల్ గేమ్స్

వైరాటౌన్, నవంబర్ 13: తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల వైరాలో మూడు రోజులుగా కొనసాగుతున్న సంక్షేమ గురుకులాల జోనల్ స్పోర్ట్స్ మీట్ గురువారం ముగియనున్నది. మూడో రోజు ఆటలు పోటాపోటీగా జరిగాయని ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సమత తెలిపారు. నువ్వా నేనా అన్నట్లు సాగిన పోటీల్లో విజేతలకు తహసీల్దార్ కెవి.శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు.

పాఠశాలలో కళావేదిక ప్రారంభం

కొణిజర్ల, నవంబర్ 13: మండలంలోని సింగరాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిల్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ వారి సహయంతో నిర్మించిన కళావేదికను ఆ సంస్థ చైర్మన్ షేక్ చాంద్ పాషా బుధవారం ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ, ఎంఈవో శ్యాంసన్, ప్రాజెక్టు డైరెక్టర్ రామానుజాచార్యులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

న్యాయవాదుల సంక్షేమానికి 200 కోట్లు కేటాయించాలి

మధిర, నవంబర్ 13: న్యాయవాదుల సంక్షేమానికి ప్రభుత్వం రెండు వందల కోట్లు కేటాయించాలని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్(ఐఏఎల్) ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ లతీఫ్, ఓరుగంటి శేషగిరిరావు డిమాండ్ చేశారు. మధిర కోర్టు ప్రాంగణంలో నవంబర్ 30, డిసెంబర్ 1 తేదీల్లో హనుమకొండలో జరుగనున్న ఐఏఎల్ రాష్ట్ర రెండవ మహాసభల పోస్టర్లను వారు విడుదల చేశారు.

30 పడకల ఆస్పత్రికి స్థల పరిశీలన

ముదిగొండ, నవంబర్ 13: మండల కేంద్రంలో 30 పడకల ఆస్పత్రి ఏర్పాటుకు కావాల్సిన స్థలాన్ని బుధవారం తహసీల్దార్ సునీత ఎల్జిబిత్ పరిశీలించారు. ప్రస్తుత పీహెచ్‌సీ ప్రాంగణంతో పాటు ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉన్న చోట పరిశీలించి సర్వే నిర్వహించారు. ఆస్పత్రి నిర్మాణానికి కావాల్సిన స్థలాన్ని ఖరారు చేసి నివేదిక ఉన్నతాధికారులకు అందిస్తామని ఆమె తెలపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

తిరుమలాయపాలెం, నవంబర్ 13: మండలంలోని ఆకేరు, పాలేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను బుధవారం పోలీసులు పట్టుకున్నారు. మండలంలోని పడమటితండా వద్ద ఆకేరు నుంచి రెండు, కాకరవాయి సమీపంలోని పాలేరు వాగు నుంచి రెండు ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో ఎస్ఐ.జగదీష్ సిబ్బందితో వెళ్లి దమ్మాయిగూడెం వద్ద ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పాఠశాలలో బాలల దినోత్సవం

వేంసూరు, నవంబర్ 13: బాలల దినోత్సవం సందర్భంగా వేంసూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

బోనకల్లు, నవంబర్ 13: ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులతో పాటు, నాణ్యమైన విద్య అందుతుందని భాగం ఫౌండేషన్ నిర్వాహకులు, ఎల్ఆర్ఐ భాగం రాకేష్ అన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో 54 మంది విద్యార్థులకు భాగం సేవా ఫౌండేషన్ తరపున బుధవారం ప్లేట్లు పంపిణీ చేశారు.

'భూములు లాక్కోవడం సమంజసం కాదు'

ఎర్రుపాలెం, నవంబర్ 13: అల్లుడు స్వార్థం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుల భూములను బలవంతంగా లాక్కోవడం ఎంత వరకు సమంజసమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఏదోఒక వివాదం మీద ప్రజల వాడడం తప్ప ప్రజలకు వెలగబెట్టింది ఏమీ లేదని విమర్శించారు.

ఎన్ఏఎస్ పరీక్షపై అవగాహన

సత్తుపల్లిటౌన్, నవంబర్ 13: సత్తుపల్లిలోని జ్యోతి నిలయం పాఠశాలలో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఎన్ఏఎస్ పరీక్షపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఎన్ఏఎస్ పరీక్షకు సంబంధించి విద్యార్థులను మరింత శ్రద్ధ వహించి మంచి ఫలితాలు వచ్చేలా శిక్షణ ఇవ్వాలని ప్రధానోపాధ్యాయులకు ఎంఈవో రాజేశ్వరరావు కోరారు. జిల్లా అకడమిక్ మానిటరింగ్ రవికుమార్, ఎన్ఏఎస్ పరీక్ష ఫలితాల ఆవశ్యకతను తెలిపారు.

కార్మిక సమస్యల పరిష్కారమే ధ్యేయం

సత్తుపల్లిటౌన్, నవంబర్ 13: పట్టణంలోని సింగరేణి జేవీఆర్. సీహెచ్‌పీ మైన్‌లో ఐఎన్‌టీయూసీ యూనియన్ పిట్ సెక్రటరీ పోగుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం రీజినల్ జనరల్ సెక్రటరీ త్యాగరాజన్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ మాట్లాడుతూ.. గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏరియా గెలుపునకు సహకరించాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

కూసుమంచి, నవంబర్ 13: రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మంత్రి క్యాంపు కార్యాలయంలో పనిచేస్తున్న వీరబాబు డ్యూటీ ముగించుకొని ఇంటికి వెళ్తుండగా రాంగ్ రూట్‌లో వచ్చిన వ్యక్తి అతి వేగంగా బండిని ఢీకొట్టడంతో వీరబాబుకు, మరో వ్యక్తికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని కూసుమంచి ఎస్సై-2 చారీ పోలీస్ వాహనంలో ఖమ్మం తరలించారు.

కరాటేలో సత్తుపల్లి విద్యార్థి ప్రతిభ

సత్తుపల్లిటౌన్, నవంబర్ 13: గోవాలో జరిగిన వరల్డ్ కరాటే చాంపియన్ షిప్ పునాకోషి షొటోఖాన్ స్పోర్ట్స్ అండర్-14 విభాగంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి డాక్టర్ కేకేఆర్ఎస్ ఆదిత్య స్కూల్ సత్తుపల్లి విద్యార్థి కే.విజవల్‌సాయిగౌరవ్ ప్రథమస్థానంతో బంగారు పతకం సాధించినట్లు కరాటే మాస్టర్ ఆర్.బాలకృష్ణ తెలిపారు.

రొయ్య పిల్లల పంపిణీ

వైరాటౌన్, నవంబర్ 13: వైరా చెరువులో మత్స్య కార్మిక సంఘ పాలకవర్గ సభ్యుల సమక్షంలో సంఘ సభ్యులు రొయ్య పిల్లలను వదిలారు. సంఘం అధ్యక్షుడు రహీం, సభ్యులు పాల్గొన్నారు.

లారీ డ్రైవర్‌పై హత్య కేసు నమోదు

మధిర రూరల్, నవంబర్ 13: తన బైక్‌ను ఓవర్ టేక్ చేసి వేగంగా వెళ్తున్న లారీని వెంబడించి అడ్డుకోవడంతోపాటు బైక్‌ను రోడ్డుపై అడ్డంగా పెట్టాడు. దీంతో డ్రైవర్ లారీని ముందుకు తీసుకెళ్లడంతో ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతిచెందాడు. ఈ ఘటన కృష్ణాపురంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. కల్లూరు మండలం యర్రబోయినపల్లికి చెందిన కొలికపోగు సోమయ్య(35) వైరా మండలం అష్ణగుర్తి నుంచి ద్విచక్ర వాహనంపై మధిర వైపు వస్తున్నాడు. ఈ క్రమంలో తనను క్రాస్ చేసుకుంటూ లారీ వేగంగా వెళ్లడంతో దారిని వెంబడించి ద్విచక్ర వాహనాన్ని రోడ్డుకు అడ్డంగా పెట్టాడు. దీంతో డ్రైవర్, క్లీనర్ కిందకు దిగి.. ద్విచక్ర వాహనం అడ్డు తీయాలని చెప్పినా సోమయ్య వినలేదు. దీంతో లారీని స్టార్ట్ చేసి ముందుకు తీసుకెళ్లడంతో ఢీకొని సోమయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. రక్తపు మడుగులో ఉన్న బ్లూకోల్ట్స్ సిబ్బంది గమనించి సోమయ్య మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మధిర రూరల్ ఎస్సై లక్ష్మీభార్గవి హత్య కేసు నమోదు చేశారు.

పామాయిల్ సాగుపై అవగాహన

కొణిజర్ల, నవంబర్ 13: మండలంలోని గుబ్బగుర్తిలో గోద్రెజ్ పామాయిల్ కంపెనీ సమాధాన్ సెంటర్ నుంచి పామాయిల్ ప్రాముఖ్యతను తెలిపేందుకు వీడియో వాహనం ద్వారా అవగాహన కల్పించారు. ఈ వాహనాన్ని జిల్లా ఉద్యాన అధికారి ఎం.వీ.మధుసూదన్ జెండా ఊపి ప్రారంభించారు.